# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 200, ఫైర్ ఫాక్స్. వీ.ఏ. 22031.

## ప్రభువును ఘనపరచుము (Magnify the Lord)

జాయిసీ మోరీస్ By Joyce Morris 10/02/2008

మనమందరము దేవునిలో ఐఖ్యతను కలిగి ఉండాలి. ఈ ఐఖ్యత అనేది ప్రభువుతో మనకున్న సంబంధమును బట్టి వచ్చును. మొదట మనము దేవునితో ఐఖ్యమై ఉండాలి, ఈ విధంగా ఉన్నప్పుడు ఇతరులతో కూడా ఐఖ్యత కలిగి ఉండగలము. మనతోటి వ్యక్తి దేవునితో నిజమైన ఏకత్వమును కలిగి లేకపోయినట్లయితే అటువంటి వారి మధ్య అనైక్యత చోటు చేసుకుంటుంది. సహజముగా స్త్రీ పురుషుని కంటె అధికమైన ఉద్రేకపూరితమైన వ్యక్తిత్వమును కలిగి ఉంటుంది. పురుషులు ప్రతి విషయాన్ని మనస్సులోనే దాచుకొనుటకు కారణం వారు ఆ విధంగా నేర్పించబడ్డారు. వారిలో కొంతమంది అల్ప ఉద్రేకులు, మరకొందరు వారి మనసులో అన్ని విషయాలను దాచుకోలేరు.

చాలామంది పురుషులు చిన్నవయస్సులోనే గుండెపోటుకు గురి అవడానికి కారణం వారి మనస్సుల్లో ప్రతి విషయాన్ని దాచుకొనుటయే. కాబట్టి ఈ దినం వాటికి సంబంధించి అనేకమైన అంశాలను నేను మీతో పంచుకోవడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. మీరు కూడా నాతో కలసి సంతోషించండి. మనము ప్రాముఖ్యమైన దినములలో ఉన్నాము. మనము ఆయనలో ఏ విధంగా జీవించాలని ఆయన కోరుకుంటున్నాడో ఆ విషయాలను గూర్చి మనము తెలుసుకొనుట అద్భుతమైన విషయము. భార్యభర్తలు ఒకరి మనసుని ఒకరు నిజంగా తెలుసుకొనే కొలది, ఒకరి విధానాలు, ఆలోచనలు మరియు ప్రతిస్పందనలు మరియొకరు తెలుసుకొనే కొలది వారి మధ్య బంధం బలపడుతూ ఉంటుంది. ఇదే విధంగా మన పరలోకపు తండ్రి ఆయన మార్గాలను గూర్చి మరియు ఆయనను గూర్చి మనము తెలుసుకొని యుండాలని ఆయన ఆశపడుచున్నాడు మరియు ఆయన ఆలోచనలు, ఆయన కదలికలు, ఆత్మ సంచారమును గూర్చి మనము తెలుసుకొనుట ద్వారా పరిశుద్ధాత్మను, లోకసంబంధమైన ఆత్మను వివేచింప శక్తిగలవారగుదుము. ఈ విషయాలను దేవుడు బోధించునపుడు వాటిని నేర్చుకొనుట ప్రారంభమగును. భర్త భార్యను, భార్య భర్తను ఓదార్చే సమయాలు ఉండవచ్చు. అదే విధంగా మన పరలోకపు తండ్రిని మనము ఓదార్చ వలసిన సమయాలు ఉంటాయి. తండ్రీ, మేము ఏవిధంగా నిన్ను ఓదార్చగలము అని నేను అడుగుతూ ఉంటాను. నేను నిజంగా మీకు చెప్పవలసిన ముఖ్యమైన అంశము అదికాదు గాని పైన చెప్పిన విషయాలు ఇప్పుడు కొద్దిగా చర్చించుకొని తరువాత వాటిని కొనసాగించుదాం. పాత నిబంధనలో ఆయన కోపము రగులుకొనిన విధము మనము చూడవచ్చు. దేవుడు పశ్చాత్తాప పడిన సందర్భములు కలవు. పశ్చాత్తాప పడుట అనగా మనస్సు మార్చుకొనుట. దేవుడు పశ్చాత్తాప పడి ఆయన తీసుకున్న నిర్ణయాలను మార్చుకున్న సందర్భాలు అనేకమైనవి ఉన్నాయి. దేవునిని గురించి, ఆయన మార్గములను గురించి నీవు నేర్చుకోవడం ప్రారంభించావు. నీవు, నేను దేవుని మార్గములను అర్థము చేసుకొనుటకు ఇశ్రాయేలు ఒక చక్కని ఉదాహరణ. ఆయనతో సన్నిహిత సంబంధము కలిగియుండుట ద్వారా ఆయన పశ్చాత్తాప పడిన సందర్భాలు మనము తెలుసుకొనవలెనని ఆయన ఆశించు చున్నాడు.

పరిశుద్ధాత్మను దు:ఖపరచిన సందర్భ ములను మనము తెలుసుకొన వలెనని ఆయన ఆశపడుచున్నాడు. మన జీవితంలో పరిశుద్ధాత్మ ప్రవాహమును ఆపి వేయబడిన సందర్భాలు తెలుసుకొనుట ద్వారా ఆత్మలో దేవునితో ఏకత్వమును కలిగి యుండుట నేర్చుకొందుము. పరిశుద్ధాత్ముడు మర్యాదపూర్వకమైన వ్యక్తి, సున్నిత మనస్కుడు. ఆయనను గౌరవించక పోయినట్లయితే ఆయన వెనుకకు వెళ్ళిపోతాడు. పరిశుద్ధాత్ముడు ఆదరణ కర్త. ఆయన ద్వారా మనము ఆదరించ బడుచున్నాము. దేవుని నుండి ఓదార్పు పొందుట ద్వారా ఇతరులను మనము ఓదార్చ గలుగు చున్నాము. మన దేవుడు అద్భుతమైన వాడు. నీవు ఎటువంటి పరిస్థితుల గుండా వెళ్ళినా కూడా ఆ పరిస్థితులలో నిన్ను ఓదార్చువాడు. తండ్రిని, వాక్యమును మాత్రమే కాదు, పరిశుద్ధాత్మను కూడా ఒక వ్యక్తి అని గ్రహించి, ఆయనను గుర్తించి గౌరవించాలి. దేవుడు చేయు క్రియను నేను చూచుట మొదలు పెట్టాను. నలువది సంవత్సరములను దృష్టించుము. అది చాలా ఎక్కువ కాలమే అయినను దానితో పరలోకపు తండ్రి విసికి యున్నాడు. కీర్తన 95:10 **“నలువది యేండ్లకాలము ఈ తరము వారి వలన నేను విసికి-వారు హృదయమున తప్పిపోవు ప్రజలు వారు నా మార్గములను తెలునుకొనలేదని అనుకొంటిని”.** అమెరికా దేశమును గురించి మరియు ఇతర దేశములను గూర్చి దేవుడు ఎంతో కాలము నుండి దు:ఖ పడుచూ ఉన్నాడు. ఇశ్రాయేలీయుల కొరకు ఏర్పాటు చేయబడిన మూడు పండుగలను గురించి మీకు అందరికి తెలుసు. వాటిలో ఒక దానిని గురించి మీకు వివరించాలను కుంటున్నాను అది యేమనగా పర్ణశాలల పండుగ.

తండ్రియైన దేవుడు ఇశ్రాయేలీయు లను ఐగుప్తునుండి (ఈ లోకము) విడిపించాడు. ఆలాగు విడిపింపబడి, దేవుని రాజ్యమునకు సాదృశ్యముగా ఉన్న వాగ్దాన దేశమునకు వెళ్ళుటకు ఆజ్ఞాపించాడు. వారిని ఐగుప్తునుండి వేరుపరచి ఆయనతో ఉండుటకు ఏర్పాటు చేసిన విధముగానే ఆయన హస్తం నీపై వేసి, నీవు ఈ లోకమును విడిచి ఆయనకు దగ్గరగా వచ్చుటకు, ఆయనను వెంబడించుటకు పిలచు చున్నాడు. ఆవిధంగా వచ్చిన వారు ఆయన ప్రజలుగా ఉండుటకు వారి జీవితంలో ఆయనకు మొదటి స్థానం ఇచ్చుట ద్వారా వారి ప్రతి అవసరమును ఆయన తీర్చుచున్నాడు. ఇశ్రాయేలీ యుల జీవితములో వారి ప్రతి అవసరమును ఆయన తీర్చాడు. పగలు మేఘ స్తంభమును, రాత్రి అగ్ని స్తంభమును ఉంచి వారిని నడిపించి వారి అవసరతలను తీర్చాడు. వారి ప్రయాణమునకు కావలసిన సమయము కంటె దీర్ఘకాలము పట్టుటకు కారణం, వారు దేవునికి అవిధేయత చూపుట, వారి జ్ఞానేంద్రియమును బట్టి ప్రవర్తించుట మరియు దేవుని మీద కాక సహజముగా కనబడే పరిస్థితులమీద వారు దృష్టి నిలుపుట. దేవుడు వారిని బయటకు రప్పించి మూడు పండుగలను చూపించాడు. కాని అన్నిటికంటె ఎక్కువగా ముఖ్యమైన పండుగ అయినటువంటి పర్ణశాలల పండుగను వారు అర్థం చేసుకోవాలని ఆయన కోరుచు న్నాడు. ఇశ్రాయేలీయులందరు కలసి 7 దినములు ఒక చోట ఉండుటకు తీసుకుని రాబడిరి. ఆ యేడు దినములు వారి పనులను, కుటుంబమును, స్నేహితులను, వారి సమస్యలను, వారి చుట్టూ ఉన్న పరిస్థితులను, వారిలో ఉన్న విచారమును, భయమును అన్నిటిని వదిలి దేవునితో మాత్రమే ఉండుటకు తీసుకుని రాబడిరి. ఆ యేడు దినములు వారు చేయుటకు యేమియు లేదు. యేడు అనగా పరిపూర్ణతకు సాదృశ్యము. దేవునిలో విశ్రాంతి పొందుటకు వచ్చే ప్రజలకు సాదృశ్యముగా ఉంది. విశ్రాంతిలోనికి మరియు ఆయనను ఘనపరచే స్థల ములోనికి వారు వస్తారు. Magnify అనే ఆంగ్ల పదమునకు అర్థము ‘పెద్దదిగా చేయుట’. నీ సమస్యను, నీ పరిస్థితులను, నీ కుటుంబమును, నీ ఉద్యోగమును లేదా దేనినైనా దేవుని

కంటె పెద్దదిగా చేయు చున్నావా? ఈ సృష్టిలో అన్నిటికంటె దేవుడు గొప్పవాడు అనే విషయాన్ని అర్ధం చేసుకోవాలి.ఆ యేడు దినములు వారు సణుగులు లేదా ఫిర్యాదులు చేయలేదు. దేవుని స్ధుతించి, ఆరాధించుట మాత్రమే వారు చేసిరి. వారు హృదయంలో దేవుని ఘనపరచుట అనేది తప్ప మరేమియు వారు చేయలేదు. ఆ విధంగా చేయడం వలన యేమి జరిగినది? వారు ఆత్మలో విశ్రాంతి పొందారు. ఇదే విషయాన్ని ఇంకా వివరిస్తాను.

వారు వచ్చినప్పుడు ఒక వస్తువును తీసుకుని రావలసి ఉంది. వారు తీసుకుని రావలసినది యేమనగా దహనబలి. నీవే సజీవ యాగముగా చేయబడాలి. Magnify అనగా ఆకారములో పెద్దదిగా చేయుట, ప్రాముఖ్యమైనదిగా లేక మహిమపర చుట లేక స్తుతి చేయుట ఇది వెబ్‌స్టర్ డిక్షనరీలో ఉన్న అర్ధము. వారు ఇష్టపడినా, ఇష్టపడక పోయినా దేవుని స్తుతించాలి, మహిమపరచాలి. ఆ యేడు దినములు వారి జీవితంలో యేమి జరిగినా దానిని లెక్కచేయ కుండా వారు దేవుని స్తుతించి మహిమపరచాలి. వారు దృష్టి పెట్టవలసినది దేవుని మీద మాత్రమే. నీవు ఎదుర్కొనే ప్రతి పరిస్థితిలోను ఇదే విషయాన్ని బోధించుటకు దేవుడు ప్రయత్నించు చున్నాడు. నీ జీవితంలో నీవు ఎదుర్కొనే సమస్యలు, పరిస్థితుల కంటె దేవుడు గొప్పవాడు అనే విషయాన్ని నీవు గ్రహించాలని ఆయన కోరుచున్నాడు. ఎఫెస్సీ 1:20 ఈ భాగమును చదువుట ద్వారా చెప్పబడుచున్న అంశమును అర్ధం చేసుకొనుటకు సహాయపడును. 20 వ వచనము “ఆయన ఆ బలాతిశయము చేత క్రీస్తును మృతులలోనుండి లేపి, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడి పార్శ్వమందు కూర్చుండబెట్టి యున్నాడు”. 21 వ వచనము “సమస్తమైన ఆదిపత్యము కంటెను అధికారము కంటెను, శక్తి కంటెను, ప్రభుత్వము కంటెను ఈ యుగమందు మాత్రమే కాక రాబోవు యుగమునందునూ పేరుపొందిన ప్రతి నామము కంటెను” 22 వ.“మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైన ఆయనను సంఘమునకు శిరస్సుగా నియ మించెను” 23 వ. “ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది”. పై వాక్య భాగము మీకు తెలుసని నేనెరుగుదును. అయినప్పటికి మీకు వివరించాలను కొనుటకు కారణం,చాలా సంవత్సరాల క్రితం దేవుడు ఉన్న చోటనుండి లేవమని చెప్పాడు ఎందుకనగా నీ యెడల నా యెడల జరిగిన వాటిని మనము గ్రహించాలని, ఆ స్థలములో ఉండుటకు నేర్చుకోవాలని, అక్కడ జీవించుటకు మరియు మన ఉనికిని అక్కడ కలిగియుండాలని ఆయన కోరు చున్నాడు. ఉన్నచోటనుండి లేచుట లేదా మేల్కొనుట అనగా మనస్సులో మేల్కొనుట, పరిస్థితులు నీకు వ్యతిరేకముగా ఉన్నప్పటికి దేవుని నుండి తొలగిపోకుండ ఆయనలో నిలిచియుండుట నేర్చుకోవాలి. ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో దేవుని మహిమ చేతను శక్తి చేతను ఆయన అలంకరింపబడ్డాడు అని వ్రాయబ డింది. 20 వ వచనంలో“ఆయన బలాతిశయము చేత క్రీస్తును మృతులలోనుండి లేపి, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడి పార్శ్వమందు కూర్చుం డబెట్టుకొని యున్నాడు”. ఆయన దీనిని ఎక్కడ చేశాడు? 21 వ వచనం “ అన్నింటికంటెను పైన- ఇప్పుడు ఆయన ఉన్న చోటనే నీవు కూడా ఉన్నావు. ఇదే విషయమును మరలా చెప్పమంటారా? నీ చుట్టూ ఆకాశమండల శక్తుల ప్రభావం ఉంది, దాని ద్వారా ఎన్నో చీకటి శక్తులు మరియు అనేక దురాత్మలు నీమీద పనిచేస్తున్నాయి కాని యేసుక్రీస్తు ఎక్కడనుండి తిరిగి లేచారు? సమస్త ఆధిపత్యముకంటెను, అధికారము కంటెను శక్తికంటెను, ప్రభుత్వము కంటె పైగా. కనుక నీవు కూడా అన్నింటి కంటె పైగా ఉన్నావు. “మీరు శక్తి చేత నింపబడి యున్నారు, సర్పము తల చితక గొట్టుటకు మీకు అధికారము ఇచ్చితిని” అని ప్రభువు శిష్యులకు చెప్పి

యున్నాడు. వాటిని బట్టి సంతోషించ వద్దుగాని మీ రక్షణను గూర్చియు, నీ జీవితంలో ఆయన చేసిన వాటిని బట్టి సంతోషించమని ప్రభువు చెప్పియు న్నాడు. శక్తి కంటెను, బలము కంటెను మరియు ప్రపంచంలో ఉన్న దానికంటెను అనేక రెట్లు ఎక్కువగా సంతోషించమని ప్రభువు చెప్పియు న్నాడు. దానికి కారణం ఆయన వెళ్ళిన స్థలమునకు నిన్ను కూడా తీసుకుని వెళ్ళును. ఇదే శుభ వర్తమానం. ఎఫెస్సీ 2:21 "ప్రతి కట్టడము ఆయనలో చక్కగా ఆమర్చబడి ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది". కావున ఆయన ఎక్కడ ఉంటే నీవును అక్కడే ఉంటావు.అయితే నీవు ఎక్కడ నుండి లేపబడుతున్నావు? ప్రతి అధికారము కంటెను, ఆదిపత్యము కంటెను, శక్తి కంటెను, ప్రతి విధమైన ప్రభుత్వము కంటెను హెచ్చుగా నీవు లేపబడచున్నావు. ఈ మాటలు ఇశ్రాయేలీయులతో చెప్పబడినప్పుడు దేవుడు వారిని తన కుమారులుగా పిలిచినట్లు వాక్యములో చూస్తాము. బుద్ధిహీనుడైన కుమారుడు తండ్రిని దు:ఖపరచును అని సామెతలు గ్రంధంలో చెప్పబడినది. నీవు నాకు విధేయత చూపిన యెడల, ఉన్నత స్థలములో నిన్ను కూర్చుండ బెట్టి రాజ్యములన్నింటి పైన నిన్ను నియమించెదను అని పాత నిబంధన గ్రంధంలో వ్రాయబడినది. జనముల పైన నియమించుటే గాక, రాజ్యములను నీకిచ్చెదను అని ఆయన అంటున్నాడు. ద్వితీయోపదేశకాండము 28:1 **"నీవు నీ దేవుడైన యహోవా మాట శ్రద్ధగా విని, నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలన్నిటిని అనుసరించి నడచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమిమీద నున్న సమస్త జనములకంటె నిన్ను హెచ్చించును. 2 వ వచనం "నీవు నీ దేవుడైన యెహోవా మాట వినిన యెడల ఈ దీవెనలన్నియు నీ మీదికి వచ్చి నీకు ప్రాప్తించును".** అందుచేత దేవుడు తన పరిశుద్ధులను దేశ దేశాల వారికి పరిచర్య చేయుటకు దేవుడు వాడుకొనుచున్నాడని మనం గ్రహిం చాలని దేవుడు కోరుచున్నాడు. ఈ లోకంలో ఉన్న ఎటువంటి నామము అయినా ప్రతి నామము కంటెను గొప్పవాడు. రకరకాల రోగములు క్యాన్సర్ వంటి రోగముల కంటెను ఆయన గొప్పవాడు. దేవుడు నిన్ను నన్ను క్రీస్తులో జీవించుటకు, ఆయనలో ఉనికిని కలిగి యుండుటకు పిలిచియున్నాడు. కాబట్టి ఇతరులవలె ఈ లోక సంబంధమైన వాటి మీద దృష్టి నిలుపక, పరలోక సంబంధమైన స్థలములలో నివసించడానికి ఆయన మనలను పిలిచియున్నాడు. దేవుడు చెప్పే వాటిని అర్థం చేసుకోవడానికి వీలుగా మీకు కొన్ని ఉదాహరణలు ఇవ్వాలనుకుంటున్నాను. గడచిన వారం నుండి నేను దానిని గురించి ధ్యానించు చున్నాను. దేవా నేను పైన ఉన్నాను అనే భావన నాకు కలుగుట లేదు అని చెప్పాను. నీవు ఎందుకు ఆ విధమైన అనుభూతిని పొందుతున్నావు అని ప్రభువు నన్ను అడిగియున్నాడు. కొన్ని సార్లు నేను పైన ఉన్నాను అనే భావన నాకు కలుగుట లేదు. నీవు ఎందుకు అనుభూతులను ఆశ్రయించు చున్నావు. సరే, కొన్ని సార్లు నీవు పైనున్నావు అనే అనుభూతి కలుగక పోవుట నిజమే. మీలో ఎంతమంది దానిని అంగీకరిస్తారు? మీరు అను భూతుల మీద ఆధారపడరాదు. అనుభూతుల మీద ఆధారపడమని నేను మీకు భోధించలేదు అని ప్రభువు చెప్పియున్నాడు. వాక్యం ప్రకారం నడచుకోవాలని దేవుడు చెప్పియు న్నాడు. నిన్ను సకల దేశముల కంటె ఎత్తుగాను, పైగాను నిన్ను నియమించియున్నానని వాక్యం చెప్పుచున్నది. ఎందుకనగా నీవు నాతో కూడా నా తండ్రి కుడిపార్శ్వమున కూర్చుని యుండుట వలన. ఈ ప్రాముఖ్యమైన విషయాన్ని నీవు అర్థం చేసుకున్నావని నేను తలంచు చున్నాను. "నీవు లేవ వలసిన దినము ఇదియే". యెషయా గ్రంధంలో లెమ్ము, లెమ్ము అని వ్రాయబడియున్నది. నేను ఇక్కడికి రాక మునుపు మీరు ఆ పాట పాడియున్నారు. యెషయా 60:1 **"నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము తేజరిల్లుము యెహోవా మహిమ నీ మీద ఉదయించెను.** 2 వ వచనం

**“చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది కటిక చీకటి జనములను కమ్ముచున్నది. యెహోవా నీ మీద ఉదయించు చున్నాడు. ఆయన మహిమ నీ మీద కనబడుచున్నది”.**

దేవుని మహిమ నీమీద ప్రకాశించు చున్నదని నీకు తెలుసు. నీ వెలుగు ప్రకాశింపనీయాలి.కాని చాలామంది వారి పరిస్థితులను బట్టి, సమస్యలను బట్టి వారి వెలుగును ఆర్పి వేయుచున్నారు. మనుష్యులు వారి దృష్టిని బట్టికాక, అనుభూతిని బట్టి కాక, ఉద్రేకమును బట్టి కాక దేవుని వాక్యము, దేవుని ఆత్మ చెప్పే వాటిని బట్టి నడచుకొనే వారిని దేవుడు కోరుకొను చున్నాడు. దేవుని ఆత్మను బట్టి అనుసరించుట ప్రారంభమైన ప్పుడు శరీరక అనుభూతిని అనుసరించలేరు. జీవితంలో కొన్ని విషయాలను వదలివేయ వలసిన అవసరత ఉంటుంది. దేనిమీద అయితే మనస్సు ఉంటుందో అదే జీవిత ఉనికికి మూలకారణం అవుతుంది అనే విషయాన్ని చాలా కాలం క్రితం నేను నేర్చుకున్నాను. నీ విషయంలో కూడా అదే జరుగును. నీ కన్ను నీ మనస్సుకు కిటికీ వంటిది. మరలా చెప్పమంటారా? నీ కన్నులు నీ మనస్సుకు కిటికీ వంటివి కాబట్టి నీవు దేనినైనా చూచినపుడు దాని రూపము మొదటగా నీ మనస్సులో బద్రము చేయబడినను, ఆ సమయంలో నీవు ఏమి చేయాలి అనే విషయమై నిర్ణయం మరియు ఎంపిక చేసుకునే సౌలభ్యం నీకు ఉన్నది. నీకు నీవే ఎంపిక చేసుకోవచ్చు. మనకు తెలిసిన వాటి విషయమై మరియు అర్థం చేసుకున్న వాటి విషయమై నీవు నేను బాధ్యత కలిగిన వారుగా ఉండాలని దేవుడు ఈ దినమున చెప్పుచున్నాడు. ఇశ్రాయేలీయులకు దేవుడు ఏడు దినములు ఆయనను ఆరాధించాలని తెలియచేయుట ద్వారా ఆయన ఘనపరచబడాలని ఇష్టత కలిగి యున్నాడు. “రండి మనము ప్రభువును ఘనపరచుదుము.” దేవుడు నిజముగా ఈ దినం నీతో, నాతో చెప్పే మాట ఇదియే. నీకున్న సమస్యలను పెద్దవిగా చేసి చూపాలని ఆయన ఆశించుట లేదు. నీ శరీరములో ఉన్న అనారోగ్యమును నీవు పెద్దదిగా చేసి చూపాలని దేవుడు ఆశించుట లేదు. నీవు దానిని పెద్దదిగా చేసే కొలది అది దేవుని కంటె పెద్దదిగా తయారగును. దానిమీద నీవు దృష్టి నిలిపే కొలది అది క్లిష్టతరముగా మారును. రోమా 4 ఇది మనకు పరిచయమున్న మరియొక భాగము. రెండు లేక మూడు సార్లు దీనిని గూర్చి ధ్యానించిననూ మరియొక మారు మాట్లాడాలని ఆశించుచున్నాను. మనము దేవుని ఎలా సంతోషపరచగలము? ఆయనను దు:ఖపరచ కుండా ఉండగలమా?రోమా 4:19 ‘‘అతడు విశ్వాసమందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సు గలవాడైయుండి, అప్పటికి తన శరీరం మృతతుల్యమైనట్టును, శారా గర్భమును మృతతుల్యమై నట్టును ఆలోచించెను గాని, 20 వ వచనం అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక దేవునిని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను. 22 వ వచనము అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను”. ఈ భాగమును వివరించాలని ఆశ పడుచున్నాను. అబ్రహాము తన శరీరమును గూర్చి లెక్క చేయలేదు. అబ్రహాము తన శరీరమునే కాక తన భార్య శరీరమును కూడా లెక్క చేయలేదు.దేవుని నుండి ఒక మాటను విన్న వెంటనే దానిని గూర్చి నీవు ఏమి చేస్తున్నావు అనే విషయాన్ని ఇతరులకు చెప్పినప్పుడు నీలో సహజ సిద్ధముగా జరిగే దానిపై నీవు లక్ష్య ముంచవు. దాని గూర్చి ఆలోచించుట గాని, దాని గూర్చి మాట్లాడుట గాని చేయకుం డుటకు కారణం ఒక వేళ నీవు ఆ విధంగా చేస్తే నీ స్థానము నుండి క్రిందికి దిగజారి, నీవు చేసేది దేవుని కంటె గొప్పదిగా తలంచే భ్రమలో ఉంటావు. ఆ విధంగా సమస్యను పెద్దదిగా చేయుట ద్వారా సమస్య గంభీరంగా చేయబడి దేవుడు కోరినది చేయలేని స్థితిలో నిలచిపోతావు. అబ్రాహాము దేవుని వాగ్దానము పట్ల అవిశ్వాసము చూపలేదు అని వ్రాయబడి ఉన్నది.

మనము ఎదుర్కొన్న పరిస్థితులను బట్టి దేవుని మీదనుండి దృష్టి మరలినపుడు మన సామర్థ్యము మీద నమ్మకము పోవును అనేది సత్యము. మన సామర్థ్యము మీద నమ్మకము పోవుటయే కాదు గాని దేవుడు ఇచ్చిన శక్తి సార్థ్యమును కూడా పోగొట్టు కొందుము. ఇది సత్యము కాదా? ఎవరైనా దీనితో ఏకీభవిస్తున్నారా? మీరు తప్పకుండ ఏకీభవిస్తారని నా నమ్మకం. ఈ దినాలలో చాలామంది రోగములతో బాధపడుటకు కారణం ఇదియే. ఈ విషయంలో అమెరికా దేశం మొదటి స్థానంలో ఉంది. రండి, నేను చెప్పేది వినండి. దేవుని వాగ్దానమును అబ్రహాము బలహీన పరచలేదు. ఇప్పుడు ఆ వాగ్దానములో అతడు ఎదగవలసి ఉంది. దేవుడు చెప్పిన ప్రకారం అబ్రహాము తన కుటుంబమును వదిలిపెట్టాడు. వారి నమ్మకాలను వదిలిపెట్టాడు. ఐగుప్తు దేశము వెళ్ళుట ద్వారా ఒక పొరపాటు చేశాడు. అతను తిరిగి వెనుకకు లోకములోనికి వెళ్ళినను దాని నుండి సమస్త విషయములు నేర్చుకున్నాడు. తరువాత దేవుని కొరకు ఒక బలిపీఠమును కట్టాడు. దేవునితో తిరిగి సమాధాన పడ్డాడు. తరువాత భార్య మాట విని మరియొక తప్పిదము చేశాడు. ఆ కారణాన దేవుడు అబ్రహాముతో చాలా కాలం వరకు మాట్లాడలేదు. ఆదికాండము 17:1 **"అబ్రాము తొంబది తొమ్మిది యేండ్ల వాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై-నేను సర్వశక్తిగల దేవుడను, నా సన్నిధిలో నడచుచు నిందారహితుడవై యుండుము"** రోమా 4:17 **"తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచు వాడునైన దేవుని యెదుట, దేవుడు మనకందరికి తండ్రియై యున్నా డు-ఇందును గూర్చి నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమిం చితిని అని వ్రాయబడి యున్న ది".** హెబ్రీ 11:8 **"అబ్రహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదే శమునకు బయలు వెళ్ళెను మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలు వెళ్ళెను."** చాలా సార్లు దేవుని నుండి నీ దృష్టి తప్పిపోయినను దానిని ఆయన అర్థం చేసుకొనును.

యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి సిలువ మరణము పొంది నీ కొరకు నా కొరకు పర్ణశాల పండుగను నెరవేర్చడం జరిగింది. పర్ణశాలల పండుగకు నెరవేర్పు ఆయనే. ప్రాయశ్చిత్తం అనగా దేవునితో ఐక్యము చేయబడుట. అనగా తండ్రితో ఐఖ్యము చేయబడి, దేవునితో నడచుటకు నీ కొరకు నా కొరకు ఈ పండుగ ఏర్పాటు చేయబడినది. అటువంటి క్రియను మన జీవితంలో అనుమతించినపుడు అది ఒక ఉత్సవదినము. మనకు జీవమును, సమృద్ధియైన జీవమును ఇచ్చుటకు ఆ విధముగా కావలసి వచ్చెను. అది మనుష్యులు ఆచరించు ఉత్సవ పండుగ, దాని ద్వారా దేవుని మహిమ పరచుట మరియు ఆ మహిమను దేవుడు స్వీకరించుట మరియు దాని ద్వారా దేవునిని ఆరాధించే వారుగా ఉండి ఆయన మీద ఆధారపడి ఉంటారు. ఇశ్రాయేలీయులు దేవునికి విధేయత చూపించుటకు నిరాకరించిరి. 40 సంవత్సరములు వారు అరణ్యములో సంచరించారు. అయినా ఆ 40 సంవత్సరాలు దేవుడు వారికి ప్రతి అవసరతనూ తీర్చి, ప్రతి విషయములోను సణుగుకొనుచు దేవునిపై నింద మోపుచున్నను దేవుడు వారిని కాపాడియున్నాడు. వారికి ఆహారము, నీరు అందేటట్లు జాగ్రత్త చూపించాడు. వారు దేవుని నమ్మకపోయినా వారికి త్రాగు నీరు దొరికినది. అంతమాత్రమే కాదు వారి కాలి చెప్పులు అరగిపోలేదు. అంటే ఆలోచించారా? 40 సంవత్సరాలు వారు అవే చెప్పులు వేసుకుని తిరిగిరి. వారికి ఆ చుట్టు ప్రక్కల చెప్పులు ఏమీ లభ్యము కాలేదు. మనము యాత్రకు బయలు దేరునప్పుడు కొన్ని జతల చెప్పులు మన వెంట తీసుకుని వెళతాము. కాని వారు 40 సంవత్సరాలు అవే చెప్పులు వేసుకున్నారు అయినా అవి అరిగిపోలేదు. వారి చెప్పులు

అరగకుండుట మాత్రమే గాక వారి కాళ్ళు వాయలేదు. ఈ విషయాన్ని నీవు ఊహించగలవా? ఇవన్ని జరుగుట వారు చూచినను వారు దేవుని విశ్వసించ లేకపోయారు. వారు దేవుని మీద సణుగుకొనుచూ ప్రతి విషయములోను ఫిర్యాదు చేయుచూ తిరిగి ఐగుప్తుకు వెళ్ళాలనే కోరికను వ్యక్తము చేయుచుండిరి. 40 సంవత్సరాలు నన్ను దు:ఖపరచారు అని దేవుడు చెప్పుచున్నాడు. దేవుడు 40 సంవత్సరాలు వారికి సమయ మిచ్చాడు. 40 సంవత్సరాలు అనగా ప్రయత్నించి, నిరూపించి, పరీక్షిం చుట.అరణ్య ప్రయాణము అనగా నీ హృదయ స్థితిని బహిర్గత పరచుట కొరకు మాత్రమే. ఆయనను ఆరాధించే వారు,సేవించే వారు కావాలని దేవుడు ఆశించు చున్నాడు. ఆయనను ప్రేమించే వారు కావలెనని దేవుడు ఆశించు చున్నాడు. ఆయన ఎవరో తెలుసుకుని ఆయనను ప్రేమించే వారి కొరకు దేవుడు చూచు చున్నాడు. ఆయన యందు నిజంగా విశ్వసించి ఆయన స్నేహితునిగా ఉండేవారి కొరకు ఆయన ఎదురు చూచు చున్నాడు. పరలోకపు తండ్రిని ఒక స్నేహితునిగా తెలుసుకొనుట అనేది అత్యంత ఉన్నతమైన సంబంధము.

దేవునిని ఒక స్నేహితునిగా గుర్తించ గలిగిన స్థలమునకు అబ్రహాము వచ్చాడు. సొదొమ గొమొఱ్ర విషయమై దేవుడు చేయబోవు చున్నదానిని గురించి వాక్యములో ఏమి చెప్పబడిందో తెలుసా?“ ఈ సంగతిని నా స్నేహితుడైన అబ్రహాముకు మరుగు పరచెదనా”? నేను చేయబోయే దానిని అబ్రహాముకు తెలియపరచక యుందునా’’? అబ్రహాము దేవుని స్నేహితుడని నీకు తెలుసు. ఈ గదిలోని వారందరూ దేవుని స్నేహితులుగా పిలువబడ్డారు కాని దేవుని స్నేహితునిగా ఉండుటకు నీవు చేయవలసిన పని యేమనగా యోహాను 15:10-14 లో శిష్యులు ఒకరినొకరు ప్రేమించుకుని ఒకరి కొరకు ఒకరు ప్రాణము పెట్టుటకంటె గొప్ప విషయం లేదని పై వాక్యంలో చెప్పబడింది. మనుష్యులు ఒకరికొరకు ఒకరు ప్రాణము పెట్టుట అనేది ఉన్నతమైన ప్రేమయై ఉంది. క్రీస్తు ప్రేమను అర్థం చేసుకొనుట ద్వారా నీవు అక్షరాలా దేవునికి పరిచర్య చేస్తున్నావు. నీవు ఈ సత్యమును ఎరుగుట ద్వారా ప్రతి సమయంలోను క్రీస్తు నీలోనుండి ప్రవహించుటకు అనుమతించుచున్నావు. అది ఎంత కాలము అయినా సరే, అది దేశదేశాలకు గాని లేక ప్రపంచమునకు గాని లేక ఒక వ్యక్తికి గాని నీ ద్వారా దేవుడు పరిచర్య చేస్తున్నాడు.ఎందుకంటె ఆ వ్యక్తి దేవునిలో భాగము కనుక. మత్తయి 25:31-40 లో ప్రభువు రాకడను గూర్చి చెప్పుచున్నది. ఆయన దూతలతోను తన మహిమతోను వచ్చునప్పుడు గొఱ్ఱెలను మేకలను వేరు చేయును అని చెప్పబడింది. దేవునికి విధేయత చూపని వారు మేకలని మనకు తెలుసు. ఈ అధ్యాయము మనకు బాగా తెలుసు కాని దానిలో “నేను ఆకలి గొనినపుడు నాకు ఆహారం పెట్టిరి, దాహం వేసినప్పుడు నాకు నీళ్ళు ఇచ్చారు. నేను చెరసాలలో ఉన్నప్పుడు నన్ను చూడ వచ్చితిరి, నేను దిగంబరిగా ఉన్నప్పుడు నాకు బట్టలు ఇచ్చిరి అని ప్రభువు చెప్పియున్నాడు. ఈ అధ్యాయము నీకు నీవుగా చదువగ లవు గాని ప్రతి వ్యక్తి ఆయనలో భాగమని, ప్రతి సమయంలోను ఆయన చేయదలచుకున్నవి నీ ద్వారా చేయుటకు నీవు అనుమతించి నప్పుడు పరలోక తండ్రిని నీవు సంతోష పరచు చున్నావు.నీవు ఎవరికైతే దేవుని పరిచర్య చేస్తున్నావో ఆ వ్యక్తిని ఆదరించుట మాత్రమే కాదు దేవుని కూడా నీవు ఆదరించు చున్నావు మరియు ఆయన ప్రేమ, ఆయన శాంతి సమాధానము ద్వారా ఎవరినైతే నీ ద్వారా తాకుటకు నీవు దేవుని అనుమతిస్తావో అప్పుడు ఆయనలో ఆనందం ఉంటుంది. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించవలెను అనగా నీ పొరుగు వాడు ఏ అవసరతలో ఉన్నప్పటికి అది సహజ అవసరత కావచ్చు లేదా ఆత్మీయ అవసరత కావచ్చు. ఒక వ్యక్తి దిగంబరిగా ఉన్నాడు అనగా ఆ వ్యక్తి దేవుని ఆత్మలో నడచుట లేదు అని అర్థం.ఆ వ్యక్తి తండ్రితో సంబం ధమును కలిగి నడచుట లేదు కనుక అటువంటి వారిని తిరిగి దేవుని

యొద్దకు తీసుకు రావాలంటే క్రీస్తు ప్రేమ అవసరమై ఉంది. క్రీస్తు ప్రేమను చూపుట ద్వారా అతని హృదయమును అక్షరాలా తాకుచున్నట్లే. ఈ విషయాన్ని నేను చాలా కాలం క్రితం నేర్చుకున్నాను. ఒక త్రాగుబోతును త్రాగుబోతుగా చూసినంత కాలం అతను త్రాగుబోతుగానే ఉంటాడు. ఒక వ్యభిచారిని వ్యభిచారిగా చూసినంత కాలం ఆమె వ్యభిచారిగానే ఉంటుంది. క్రీస్తు సిలువపై చనిపోయాడని నీవు అర్ధం చేసుకున్నప్పుడు ఆ వ్యక్తి కొరకు కూడా చనిపోయాడు. అందుకే "ఎవ్వరిని అపవిత్రులు అని పిలువ వద్దు" అని యేసు చెప్పియున్నాడు. కారణం దేవుడు వానిని అపవిత్రుడుగా చూచుట లేదు. ఆ వ్యక్తి కొరకు ఆయన రక్తం కార్చి సిలువపై చనిపోయాడు. నీలోను, నాలోను ఉన్న క్రీస్తు ప్రేమ ద్వారా మాత్రమే అటువంటి వ్యక్తి దేవునిలోనికి వచ్చును. ప్రతి సమయంలోను నీవు ఆయన స్వరము వినుటకు ఆయన చెప్పినది చేయుటకు కారణం పాత నిబంధనలో చెప్పబడిన దేవుని ఆజ్ఞను నెరవేర్చుటను గూర్చిన అవగాహన తప్పనిసరి. కాని క్రొత్త నిబంధనలో అది మన ఇష్టము చొప్పున చేసేది. ధర్మ శాస్త్రము ప్రకారము ఆశీర్వాదము పొందాలంటె ఆజ్ఞను నెరవేర్చాలి. కృపా కాలంలో దేవుడు ఆయన ఆత్మను, ఆయన వాక్యమును మరియు నూతన హృదయమును మనకు ఇచ్చియున్నాడు. ఆయన శక్తిని ఆయన బలమును మనకు ఇచ్చి ఇది కృప ద్వారానే చేయగలుగు చున్నాను అని చెప్ప గలుగుటకు సిద్ధపరచాడు.

ఇది క్రియలను బట్టి కాదు గాని కృప ద్వారా మాత్రమే ఇది సాధ్యము. దేవునికి నీవు స్నేహితునిగా ఎలా కాగలవు? యోహాను 15:14 "నేను మీకు ఆజ్ఞాపించు వాటిని చేసిన యెడల మీరు నా స్నేహితులై యుందురు" అని వ్రాయబడి ఉన్నది. నిజమైన స్నేహితుడు విధేయత మరియు షరతులు లేని ప్రేమను గూర్చి నేర్చుకొనును. నిజమైన స్నేహితుడు స్వార్ధపరుడుగా ఉండడు. కోపము మరియు అవిశ్వాసము కారణంగా మన చుట్టూ ఉన్న పరిస్థితులను బట్టి భయపడు చుందుము. అవిశ్వాసము దానికి కారణం కాని అక్కడ భయము కూడా ఉండును. మనుష్యులు దేవునితో ఏకత్వము కలిగి, ఆయనతో నడచుచూ ఆయన ప్రేమను ప్రవహింప చేయుటకు తన వారిని సిద్ధపరచు చున్నాడు. "జాయిసీ-నా కుమారుల జీవితాలలో పర్ణశాలల పండుగ నెరవేర్చ బడినపుడు వారు ఎన్నటికి బయటకు వెళ్ళరు. వారి జీవితంలో ఏమి జరిగినను ఆ పరిస్థితిని పట్టించుకొనక ఆయనతో ఏకత్వమును కలిగి ఆయున సహవాసములో నిలిచి యుందురు. ఆయున సన్నిధినుండి ఎప్పటికిని వెళ్ళకయుండుటకు కారణం, మీరు దేవునిని తప్ప పరిస్థితులను గొప్ప చేయుకుండుటను నేర్చుకొని యున్నారు. దేవుని జ్ఞానమునకు వ్యతిరేకముగా మనస్సునకు వచ్చు ప్రతి ఆలోచనను అనుమతించుట లేదు. దేవుని వాక్యమునకు పూర్తిగా వ్యతిరేకమైన ఆలోచన నీ మనస్సుకు వచ్చినప్పుడు, దేవుని స్థానంలో వచ్చే ప్రతి ఆలోచనను ఆలోచించుట మొదలు పెడతావు. అందుచేత వారికి కుటుంబము ప్రాముఖ్యమైనది కాదు. దేవుడు తప్ప వారికి జీవితంలో దేనికి మొదటి స్థానం లేదు. వారి హృదయం దేవునిలో విశ్రాంతి పొందుచూ, ఆయన సన్నిధిలో నివసించుచూ ఉండుటకు కారణం దేవుడు అన్ని వేళలా ఆయన సన్నిధిని ఉంచుటకు ఆశించు చున్నాడు. ఆయన మనలను ఎతైన ఉన్నత స్థలముల యందు స్థిర పరచాడనే పాఠములను నేర్చుకొని యున్నాము.

నీ జీవితంలో అనేక సంఘటనలు జరగవచ్చు. అయితే దానిపై నీవు శ్రద్ధ చూపక, దానిని పెద్దదిగా చేయక, దానిని గూర్చి ఆలోచించక ప్రభువా దాని స్థానంలో నా మనస్సుకు ఒక వాక్యమును దయచేయుము అని ప్రార్ధించాలి. ఇక్కడ మరియొక ఉదాహరణ. నీ యెదుట ఉన్న మనుష్యులకు నీ వీపు భాగము చూపించ వలసిన సందర్భములు **ఉండును. ఇక్కడ రెండు ఉదాహరణలు మీకు ఇస్తున్నాను. దావీదు యవ్వనస్తుడు. గొఱ్ఱెల**

**కాపరి. 1 సమూయేలు 17:10 “ఈ దినమున నేను ఇశ్రాయే లీయుల సైన్యములను తిరస్కరించుచున్నాను. ఒకని నియమించిన యెడల వాడును నేనును పోట్లాడుదుమని ఆ ఫిలిష్తీయుడు చెప్పుచూ వచ్చెను. 11 వ వచనము “సౌలును, ఇశ్రాయేలీ యులందరును ఆ ఫలిష్తీయుని మాటలు వినినప్పుడు బహు భీతులైరి”. 12 వ వచనము “దావీదు యూదా బెత్లెహేము వాడగు ఎఫ్రాతీయుడైన యెష్షయి అనువాని కుమారుడు. యెష్షయికి ఎనమండుగురు కుమాళ్ళుండిరి. అతడు సౌలు కాలమందు జనులలో ముసలివాడై యుండెను’’.** బాలుడైన దావీదు చరిత్ర మీ కందరికి తెలుసు. ఇక్కడ ఇశ్రాయేలీయులు పర్వతము మీద ఉన్నారు. వారు సీయోను పర్వతం మీద కాదు ఈసా పర్వతం మీద ఉన్నారు.శేయీరు పర్వతముపై ఉన్నారు.ఆరు అడుగులు కలిగిన ఆజానుబాహుడు అక్కడ ఉన్నాడు. ఆరు అనేది మానవ సంఖ్య. ఈ ప్రపంచంలో లోక సంబంధమైన మనస్సు గలవారు అనేకమంది. ఇశ్రాయేలీయులు ఆ పర్వతంపై ఉన్నపుడు ఈ బలమైన వ్యక్తి వారిని బెదిరించినపుడు వారు వణకుచూ వానితో యుద్ధము చేయుటకు పూనుకొనిరి. పర్వతము అనునది వారి మనస్సుకు సాదృశ్యముగా ఉన్నది. ఈ ఆజానుబాహుని వారి హృదయంలో పెద్దగాను, దేవుని కంటె పెద్దవానిగాను చూచుచున్నారు. దావీదు వెనుక భాగమున గొఱ్ఱెలను కాచుకొని యుండినప్పుడు ఎలుగుబంటి మరియు సింహాన్ని వధించి తన చిన్న గొఱ్ఱెపిల్లను ఎలా కాపాడుకోవాలో నేర్చుకున్నాడు. దావీదు కుటుంబంలో ఆఖరివాడు మరియు చిన్నవాడు అయినను తన అన్నలకు ఆహారాన్ని తీసుకుని వెళ్ళడానికి నిర్ణయించుకున్నాడు. అతడు వెళ్ళిన తరువాత జరిగినదంతయు మనకు తెలుసు. అతడు యేమి చేశాడో అది మీరు గ్రహించాలని ఆశపడుచున్నాను. దేవుడు అతనికి తెలుసు. దేవుని నిబంధన అతనికి తెలుసు. సున్నతి లేని ఆ ఫిలిష్తీయుని చూచి ఇశ్రాయేలీయులందరు ఎందుకు భయపడుచున్నారో దావీదుకు అర్ధం కావడం లేదు. అతనికి దేవునితో నిబంధన లేదు అని దావీదు చెప్పాడు. ఇశ్రాయేలీయులకు దేవునితో నిబంధన ఉన్నది కాని మీలో ఉన్న పొరపాటు యేమిటి? మీరు ఎందుకు అతని గూర్చి భయపడుచున్నారు? ఒక మానవుని గురించి ఎందుకు భయపడుచున్నారు. ఆ వ్యక్తిని వధించినందుకు ప్రతిఫలముగా మీరు యేమి పొందుతారు? అని దావీదు అడిగాడు.అతనిని వధిస్తే యేమి దొరుకునో తెలుసుకోవాలని దావీదు ఆశించాడు. దానికి పొందబోయే ప్రతిఫలం గూర్చి వారు దావీదుకు తెలియ చేసిరి. రాజు ఇవ్వబోయే బహుమతిని గూర్చి వారు అతనికి తెలియ చేసిరి. ప్రతిఫలముగా ఒక గృహమును, కుమార్తెను రాజు ఇస్తాడని చదువుతాము. అక్కడ దావీదుపై అసూయ పడిన వారు ఎవరు? ఫిలిష్తీయులా? కాదు, అతని సహోదరులలో పెద్దవాడు దావీదు మీద అసూయ చెందాడు. అతని అన్న దావీదుతో నిన్ను గురించి నీవు యేమి ఆలోచించుకొనుచున్నావు? నీకు అన్నీ తెలుసు అనుకొనుచున్నావా? నీవు ఎక్కడో వెనుక భాగంలో గొఱ్ఱెపిల్లలను కాచుకొనే వాడవు. ఇక్కడకు వచ్చి ఏదో చేయాలనుకుంటున్నావా? నీవు వెళ్ళి నీ గొఱ్ఱెపిల్లలను కాచుకో. నీవు బాలుడవు మాత్రమే. నీకు పనిచేయుట తెలియదు. నేను యుద్ధకవచమును ధరించియున్నాను. యుద్ధ విద్యలో తర్ఫీదు పొందిన వాడను అంటున్నాడు. అయితే అతని సమస్య యేమిటి? అతను బాగా గర్విస్తున్నాడు. చాలా మంది వారికున్న దాని గురించి ఇతరులకు చెప్తూ ఉంటారని మీకు తెలుసా? దీనిని మరలా చెప్పమంటారా? వారి నోటనుండి వచ్చేదంతా వారి గురించే. దావీదు యేమి చేశాడు? వెనుకకు తిరిగాడు. అతని అన్న చెప్పినవన్నీ లెక్క చేయలేదు. నీవు కూడా పరిస్థితులను లెక్కచేయరాదు. దేవుడు ఏదైనా చేయమని నీకు చెప్పినప్పుడు అది ఏ విధంగా చేయాలో కూడా ఆయనే సూచనలు ఇస్తాడు. దేవుడు చెప్పిన వాటిని నమ్మేవారు ఎక్కువ

మంది ఉండరు. నీ కుటుంబములోని వారు కూడా నిన్ను నమ్మరు. యేసు ప్రభువువారు ఆయన కుటుంబంలోను, ఆయన గృహములోను, ఆయన దేశములోను అద్భుతములు చేయలేక పోయారు. నీకు తెలిసిన వారు, నీకు పరిచయమున్నవారు ఎప్పటికిని నమ్మరు. అందుచేత నీ కుటుంబమునకు నీవు పరిచర్య చేయలేవు. కొన్ని సార్లు నీ స్నేహితులకు కూడా పరిచర్య చేయలేక పోవుటకు కారణం నిన్ను గూర్చి వారికి తెలుసు అని భావించుట. నిజానికి నిన్ను గురించి వారికి తెలియదు. ఆ కారణం చేత దావీదు తన అన్నలను విడిచాడు. దావీదు వెనుకకు తిరిగి తనకు జరిగిన అవమానమును గురించి ఏమాత్రము మనస్సున పెట్టలేదు. ఎందుకంటె అది సాతాను యుక్తి విధానం. చీకటి రాజ్యం యొక్క సూత్రం. ప్రతిసారి అది నీ హృదయంలో ప్రవేశించి, నిన్ను ప్రక్కదారి పట్టించి, నీకున్న సమస్యను పెద్దదిగా చేసి, వారు చెప్పినదే సరియైనది అనే భావనను కలిగిస్తుంది. అదే సత్యమని, అలా చేసినట్లయితే నీకు పేరు ప్రఖ్యాతులు వస్తాయి అనే భావనను కలిగిస్తుంది. ఆ వీరుడు నీ కంటె బలమైనవాడు అని తన అన్న చెప్పినప్పుడు దావీదు ఆ వీరుని చూశాడా? ఆ వీరుని చూడలేదు. సున్నతి లేని వీడు ఎవడు? అని ప్రశ్నించాడు. తండ్రితో అతనికున్న సంబంధమును గ్రహించాడు. దేవుని మార్గములు తెలుసు, సమస్తమును దేవునికి సాధ్యమని తెలుసు. సౌలు రాజు యొక్క యుద్ధ కవచమును ధరించి చూచి, సరిపడదని గ్రహించి వెంటనే తీసి వేసాడు. నీవు కూడా అదే చేయాలి. చాలా సమయాలలో నీ చుట్టూ ఉన్న వారు నీవు అది ఉపయోగించాలి, లేదా ఇది ఉపయోగించాలి అని సలహా ఇస్తూ ఉంటారు. వారు ప్రయత్నించి ఇది సరియైనది కాదని గ్రహిస్తారు. శిరస్త్రాణం ధరించిన వెంటనే ఇది సరిపడదు అని దావీదు గ్రహించాడు. ఇది దేవునిది కాదు ఇది పనిచేయదు అని దావీదు చెప్పాడు. కొన్ని సార్లు నీవు చేసే పని సరియైనది కాదని చేసేటప్పుడు తెలియదు. ఎవరైనా మంచి సలహా ఇచ్చినప్పుడు నీవు వింటావు గాని నీ ఆత్మ స్వరమును విన్నప్పుడు ఇతరులు చెప్పిన సలహా సరియైనది కాదు అని గ్రహించ గలవు. అపో.కా.9:36 ఇక్కడ యేసుకు చాలా విషయాలలో పరిచర్య చేసిన ఒక స్త్రీ చనిపోయెను. ఆమె చనిపోయిన కారణాన అనేక మంది స్త్రీలు అక్కడ కన్నీరు కార్చుచు, యేడ్చుచు నుండిరి. యేసుప్రభువు వారు ముఖ్యంగా చనపోయిన వారిని గురించి ప్రార్థించే సమయాలలో అనేక సార్లు ఇతరులను బయటకు వెళ్ళమని ఆజ్ఞాపించేవారు. ఆయన చేసే కార్యము మీద నమ్మకము లేనివారిని గది బయటకు పంపించేవారు. అటువంటి సందర్భాలలో విశ్వాసము, నిరీక్షణ మరియు ప్రేమ అనే అర్ధమునిచ్చు పేర్లు గల శిష్యులను తనతో తీసుకుని వెళ్ళడం జరిగేది. వీరు గాక ఇతరులు లోనికి అనుమతించబడే వారు కాదు. ఇక్కడ పేతురు చేసిన ఒక ఆశక్తికరమైన విషయం లేఖనాలను చూస్తే అర్ధం అవుతుంది. పేతురు అక్కడ ఉన్న స్త్రీల నందరిని గది వదిలి వెళ్లమని చెప్పాడు.

మనస్సుకు కన్ను ఒక కిటికీ వంటిదని గ్రహించాలి. కొన్ని సార్లు మనుష్యుల పరిస్థితులను చూచినప్పుడు అది నీ విశ్వాసమును బలహీనపరచేదిగా ఉండుటకు కారణం ఆ వ్యక్తి యొక్క పరిస్థితులను, ఆ వ్యక్తి చుట్టూ ఉన్న పరిసరాలను చూస్తున్నావు. లేఖనములను చూచినట్లయితే యేసు ప్రభువు వారు చుట్టూ చూచి, ఆమె యొద్దకు వచ్చి 'లెమ్ము' అని చెప్పారు. ఆయన ప్రార్థిస్తున్నప్పుడు దేవుడు ఆమెను తిరిగి బ్రతికించడానికి ఇష్టపడుచున్నాడు అనే స్వరమును విన్నాడు. ఆయనకు దేవుని నుండి సూచనలు ఇవ్వబడినవి. ఆయనకు విశ్వాసము ఉంది. ఆయన చనిపోయిన శరీరమును చూడలేదు. ఆయన చుట్టూ చూచి లెమ్ము అని చెప్పగా ఆమె లేచినది.

మీకు పరిచయమున్న మరియొక విషయాన్ని వివరిస్తాను. నిజంగా చెప్పాలంటే అన్నింటికంటె ఈ విషయాన్నే నేను ఎక్కువ ఇష్టపడతాను. శిష్యులను గురించి మీకు అందరికి తెలుసు. చాలా సందర్భాలలో కొన్ని

విషయాలు చేయమని యేసుప్రభువు కొన్ని సూచనలు ఇచ్చేవారు కాని వాటిని గూర్చి పూర్తి వివరాలు ఇచ్చేవారు కాదు. నీవు ఎటువంటి పరిస్థితుల గుండా వెళ్ళాలో తెలియ పరచబడదు. శిష్యులు వెళ్ళిన తరువాత అక్కడ తుఫాను వచ్చునని తెలియ పరచబడలేదు కారణం అది ముందుగా తెలిసినట్లయితే వారు అక్కడకు వెళ్ళరు. కొన్ని సార్లు దేవుడు నన్ను పంపిన చోట్లకు వెళ్ళినప్పుడు అక్కడ మనుష్యులు నన్ను చూచి ఉద్రిక్తులై నన్ను కొట్టి గాయ పరచారు. ఒక పాత ట్రేలర్‌లో ఒక వారం అంతా కూర్చుని ప్రభువా నన్ను ఎందుకు ఇక్కడకు పంపించావు అని అడిగాను. అదే సమయంలో నాకు జరిగిన దానిని గూర్చి దేవుని స్తుతించాను. అక్కడ అంతా జరిగిన తరువాత దేవుడు యేమి చేశాడో తెలుసా? అక్కడనుండి నన్ను విడిపించి వేరొక స్థలమునకు తీసుకుని వెళ్ళి నాకు చూపించాలని ఆశించిన వ్యక్తి యొద్దకు తీసుకుని వెళ్ళాడు. ఇందుకొరకే నిన్ను ఇక్కడకు తీసుకుని వచ్చాను. ఇప్పటివరకు నీవు పడిన శ్రమ వ్యర్ధము కాలేదు. అది మరియొక వ్యక్తి యెడల కార్యము చేయును అని దేవుడు చెప్పియున్నాడు. దేవుడు ఒక ప్రత్యేకమైన పనికొరకు నిన్ను పంపినపుడు నీవు ఎదుర్కొనబోయే పరిస్థితులను దేవుడు నీకు తెలియచేయడు. అవసరమైన కొన్నింటిని మాత్రమే ఆయన తెలియ చేస్తాడు. నిజం చెప్పాలంటే జరగబోయే విషయాలను దేవుడు మనకు తెలియ చేయనందుకు నేను సంతోషిం చుచున్నాను. కొన్ని సమయాలలో దేవుడు యేదైనా పని చేయమని చెప్పినప్పుడు అది శ్రమతో కూడిన పని అని తెలిసినట్లయితే ఆ పని విరమించుకో అనే భావన మనకు కలుగును. కాని దేవుడు చెప్పినది చేయాలి అని నాకు తెలుసు. ప్రభువా నా హృదయం ఎందుకు కలత చెందుచున్నది అని ప్రభువును అడిగాను. అందుకు ఆయన దీనిని గురించి ఇప్పుడు కలత చెందవద్దు అని చెప్పాడు. ఆ తరువాత దేవుడు చెప్పిన పనిని చేయుటకు పూనుకొనినప్పటి పరిస్థితులను బట్టి నా హృదయం కలత చెందినది ప్రభువా అని చెప్పాను. నీవు దేవుని మాటకు విధేయత చూపి, దాని ప్రకారం నడచినట్లయితే దాని ఫలమును చూచెదవు మరియు దాని ఫలితమును అనుభవిస్తూ ఆనందమును పొందుట ద్వారా దేవుని స్తుతించెదవు. మనము ఎటువంటి పరిస్థితుల గుండా వెళ్ళుచున్నప్పటికి ఎల్లప్పుడు దేవుని స్తుతించే వారుగా ఉండాలని దేవుడు కోరుచున్నాడు. అందుచేత ప్రతి విషయము నందును దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి, ఆ విధంగా చేయడం దేవుని చిత్తము అని వాక్యము చెప్పుచున్నది. యేసు శిష్యులను చూచి మీరు గలిలయ సముద్రమును దాటుడి అని చెప్పెను. యేసు 5000 మందికి ఆహారమును పెట్టిన గొప్ప అద్భుతమును వారు చూచి, దానిలో పాల్గొన్నారు. తరువాత యేసు మిమ్మును ఆవలి గట్టున కలుసు కుంటాను అని చెప్పి, యేసు కొండ ప్రాంతమునకు ప్రార్ధన చేసుకొనుటకు వెళ్ళెను. ఇది మీ అందరికి తెలిసిన చరిత్ర. గొప్ప తుఫాను రేగినప్పుడు యేసు నావలో నిద్రపోయెను. యేసు శిష్యులతో ఉండి నావలో నిద్రపో యాడు కాని శిష్యులు తుఫానును చూచి భయపడ్డారు. మీరు కొంచెము సహనము కలిగి యున్నట్లయితే ప్రాముఖ్యమైన విషయాలను మీకు తెలియ చేస్తాను.

ఇక్కడ పేతురు అనే వ్యక్తిని గూర్చి చర్చించుకోవాలి. గలిలయ సము ద్రము మధ్యన భయంకరమైన తుఫాను రేగినప్పుడు వారు మిక్కిలి భయపడిరి. యేమి చేయాలో వారికి తెలియ లేదు. తుఫాను అలలు భీకర ధ్వని చేయుచున్నవి. మీ జీవితాలలో చాలా సార్లు భీకర ధ్వని చేసే అలల వంటి ఆలోచనలు రేకెత్తినప్పుడు దేవుడు వాటన్నిటి కంటె గొప్పవాడు అనే విషయాన్ని అర్ధం చేసుకోవాలి.

కీర్తనలు 93:3-5 లో సముద్ర తరంగములను గురించి చెప్పబడింది. శిష్యులు భయముతోను, అవిశ్వా సముతోను ఉద్వేగ భరితమైన పరిస్థితులలో చిక్కుకొని యున్నారు. అప్పుడు అకస్మాత్తుగా ఒక వ్యక్తి నీటిమీద నడచుకుంటూ వస్తున్నప్పుడు మనకు వచ్చే ఆలోచన వంటిదే వారికి

వచ్చినది. అది ఒక భూతమని తలంచారు. "పేతురు ప్రభువా నీవేనా?" అని అన్నాడు. అనేకసార్లు చాలామంది ఉద్రేకముతోను, భయముతోను కూడిన వారి స్వంత పడవలో కూర్చుని యుండుటకు కారణం సముద్రములాంటి ఆలోచనలలో చిక్కుకొని యుండుటయే. ప్రతి దేశములో ఉన్న మనుష్యులు భయంలో జీవిస్తున్నారు. ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుచున్నది. టెలివిజన్‌లో మంచి వార్తలు వచ్చుట లేదు. దేవుని రాజ్యమును గురించిన వార్త మాత్రమే మంచి వార్త. అమెరికా దేశంతో సహా ప్రపంచ దేశాలన్ని ఆర్థిక మాంద్యమును గురించి చర్చిస్తున్నాయి. దేవుని పరిశుద్ధులారా మీరు దేవుని రాజ్యంలో ఉన్నట్లయితే అక్కడ ఆర్థిక మాంద్యము ఉండదు. నీవు ఎక్కడ జీవిస్తున్నావు? అనేది నా ప్రశ్న. నీవు దేవుని రాజ్యంలో ఉన్నట్లయితే అక్కడ ఆర్థిక మాంద్యము ఉండదు.కావున నీవు చేయబోయే పని గురించి భయము మరియు ఉద్రేకము ఎందుకు కలిగియుండాలి? నీవు చేయవలసింది యేమిటి అనగా క్రీస్తు అనే గొఱ్ఱె పిల్లను అనుసరిస్తూ జీవ మార్గంలో నిలచి యుండాలి. దేవుని రాజ్యంలో మానసిక ఒత్తిడి అనేదే లేదు. ఈ మానసిక ఒత్తిడి వలన అనేక రోగములు కలుగును. ఈ విషయంలో నీవు నేను కూడా జాగ్రత్త కలిగియుండాలి. నేను అధిక శ్రమ చేస్తున్నానా అనేది తరుచుగా గమనించుకుంటూ ఉండాలి. ఒక వేళ ఎక్కువ శ్రమ వలన శరీరం అలసిపోతున్నట్లయితే శ్రమను తగ్గించుకోవాలి. నేను చెప్పే విషయాన్ని గ్రహిస్తున్నారా? ప్రపంచం అంతా భయంలో చిక్కుకొని యున్నది. ఇక్కడ యేసు నీటిమీద నడచాడు.

నీవు క్రీస్తుతో కూడా పరలోక స్థలములయందు కూర్చుని యుండుటను బట్టి ఈ లోక సంబంధ నాధుల కంటెను, ఈ లోకములో ఉన్న ప్రతి దానికంటెను అధికముగా హెచ్చింపబడి ఉంటాము. పరలోకము అనగా నీతి, సమాధానము మరియు పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. పర్ణశాలల పండుగ ఆచరిస్తూ మరియు ప్రతి విషయమందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచూ, మనము ఎదుర్కొనే ప్రతి విషయమునందును ఆయనను గొప్ప చేయుచు ఉండుటకు కారణం దేవుని రాజ్యంలో ఆయన పరిష్కరించలేని సమస్య అనేది ఏదీ లేదు. మన దేవుడు సమస్యలను పరిష్కరించే దేవుడు. ఆయన మన సమస్యలకంటె ఉన్నతమైనవాడు మరియు గొప్పవాడు. ఆయనకు అసాధ్యమైనది యేదియు లేదు. సమస్తమును ఆయనకు సాధ్యం. యేసు నీటి మీద నడవగలిగినప్పుడు నేను కూడా నడవగలను అనే ఆలోచన పేతురుకు వచ్చింది. యేసు వద్ద ప్రతి పనికి ఒక విధానము మరియు ప్రతి సమస్యకు పరిష్కారము ఉన్నదని పేతురుయొక్క నమ్మకం. యేసు ఆరోహణమైన తరువాత పేతురు యేసు కంటె గొప్ప కార్యము చేయగలడని బోధించి యున్నాడు. కావున పేతురు దోనె నుండి క్రిందికి దిగి నీటిమీద నడచుట ప్రారంభించెను. మత్తయి 14:28 "పేతురు-ప్రభువా, నీవే అయితే నీళ్ళమీద నడచి నీ యొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనతో అనెను 29 వ వచనము ఆయన రమ్మనగానే పేతురు దోనెదిగి యేసు నొద్దకు వెళ్ళుటకు నీళ్ళమీద నడచెను గాని 30 వ వచనం గాలిని చూచి భయపడి మునిగిపోసాగి ప్రభువా నన్ను రక్షింపుమని కేకలు వేసెను. 31 వ వచనం వెంటనే యేసు చెయ్యిచాపి అతనిని పట్టుకొని అల్పవిశ్వాసీ, యెందుకు సందేహ పడితివని ఆతనితో చెప్పెను" ఇంతకుముందు ఈ వార్త మనము విన్నప్పటికి మరియొక సారి వినాలి. ఈ లోకంలో జరుగుచున్న వాటిని బట్టి నీవు దేవుని వాక్యములో నాటబడి మరియు వేరుపారి యుండాలి. ప్రతి దినము, ప్రతి సంధర్భములోను వాక్యముపై ఆధారపడాలి. పేతురు యేమి చేశాడు? నీవు యేసువు అయితే నేను కూడా నీటిమీద నడచునట్లు ఆజ్ఞాపింపుము అని ఒక్కమాట అడిగాడు. యేసు నీకు కూడా అనేక సూచనలు ఇవ్వాలని ఇష్టపడుచున్నావు. ఔను, నా కుమారుడా నీవు నా యొద్దకు రాగలుగుటకు కారణం నేను దేవుడను

మరియు నా ద్వారా నీవు సమస్తమును చేయగలవు మరియు అది మంచిదియు క్షేమకరముగా ఉండి నిన్ను పట్టుకొనబోవుచున్నాను. అది సరియైనది. నేనిక్కడ ఉన్నాను. కొన్ని అడుగులు ముందుకు వేయుము. నిన్ను పట్టుకొనుటకు ఇక్కడ ఉన్నాను. నిన్ను గూర్చి నేను బాధ్యత కలిగియుంటాను అని ఇన్ని మాటలు ఆయన చెప్పలేదు. రమ్ము అనే ఒక్క మాట యేసు చెప్పాడు. దేవుడు నాకు ప్రవచన వరమును ఇచ్చినప్పుడు అక్కడ ఎలా నిలబడగలిగాను, ఎలా కనిపెట్టగలిగాను? నీవు నిలబడగలవు అని దేవుడు ప్రవచనం చెప్పాడని మీరు జ్ఞాపకం ఉంచుకోవాలి. అప్పటికి నాకు యేమియు ఇవ్వబడలేదు. జాయిసీ నీ నోరు తెరువుము, నీ ద్వారా నేను మాట్లాడెదను అని ప్రభువు చెప్పాడు. ఆయన ఒక చిన్న మాటను ఇస్తాడు. అక్కడనుండి మాటలు ఒకదాని తరువాత ఒకటి దొర్లుతాయి. దేవుడు మనకు సమస్తము వివరంగా ఆయనే చెప్పాలని ఎదురు చూస్తుంటాము. ఒక వేళ అలా జరిగితే అది ఎటువంటి విశ్వాసం? అది విశ్వాసం కాదు. కాబట్టి యేసు పేతురుతో "రమ్ము" అని చెప్పాడు. అంతవరకు పేతురు బాగానే చేశాడు. యేసు వైపునుండి దృష్టిని ప్రక్కకు త్రిప్పుట పేతురు చేసిన పొరపాటు. అతడు చుట్టూ చూచి యేమి చేశాడు? కన్నులు మనసుకు కిటికీల వంటివి. మనము పరిశుద్ధులమైనప్పటికి ఈ లోకంలో జీవించుచున్నాము. కంటికి కనిపించని వాటిని దృష్టించాలని బైబిల్ చెప్పుచున్నది. కంటికి కనిపించే వాటిని కాకుండా కనిపించని వాటిని చూడాలి. కంటికి కనిపించేవాటిని పేతురు చూచినప్పుడు అవిశ్వాసం, భయము హృదయమున ఆవరించి మునిగిపో సాగాడు. ఇతరులు చేసేవాటిని, వారి ప్రవర్తనను చూచుట కారణంగా మన హృదయం కృంగి అనేక సార్లు ఉద్రిక్త పరిస్థితులకు లోనగుదుము. 2 కొరింథి 5:16 **"కావున ఇకమీదట మేము శరీర రీతిగా ఎవనినైనను ఎరుగము; మేము క్రీస్తును శరీర రీతిగా యెరిగియుండినను ఇక మీదట ఆయనను ఆలాగు ఎరుగము.** 17 వ వచనం **కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను"**

రక్త మాంసములలో ఉన్న క్రీస్తును గురించి కాక పునరుత్థానుడైన క్రీస్తును గురించి తెలుసుకొనుము. క్రీస్తు అక్కడ నిలువబడి పేతురూ, నీవు యేమి చేశావో చూడు అని అడగలేదు, నీవు ఘోర తప్పిదం చేశావు అని చెప్పలేదు. అవును, చాపబడిన చేయి ఎప్పుడూ అక్కడ సిద్ధంగా ఉన్నదని నీవు అర్థం చేసుకోవాలని నేను ఆశపడు తున్నాను. వాక్యమును సరిగా చదివినట్లయితే, వెంటనే ఆయన చేయి చాపి పేతురును పట్టుకొనెను అని ఉంది. దేవుడు నీవు వెళ్ళగలిగినంత వరకు వెళ్ళనిస్తాడు గాని పరిస్థితి కష్టతరముగా ఉన్నప్పుడు ఎవరో ఒకరిని ఏర్పరచి వారి ద్వారా తన చేయిని అందిస్తాడు. చేయి అనేది దేవుని రాజ్య క్రియలకు మరియు దేవుని శక్తికి సాదృశ్యంగా ఉంది. ముద్ర ఉంగరము ధరించిన చేయికి ఆ ఉంగరమును ఎలా ఉపయోగించాలో తెలుసు, అది చాపబడిన బాహువుగా ఉండును. నీవే ఆ చాపబడిన బాహువు. శుక్రవారం రాత్రి, గురువారం మరియు ఆదివారం ఉదయం మనము కూడుకొనినప్పుడు ఆయన బాహువును చాపి మనలను చేరుటకు గల కారణం ఈ లోకంలో అనేకమంది తమ మనస్సులో కలిగే ఆలోచనలు అనే సముద్రములో మునిగిపోతూ, వారు విన్నవాటిని, చూచిన వాటిని గురించిన భయముతో జీవించు చున్నారు. దేవుని బిడ్డలైనవారు కూడా నిశ్చయత కలిగి నడచు కోలేకపోవుచున్నారు. సీయోను బలము పొందుకొనుచున్నదని బైబిలు చెప్పుచున్నది. అనగా దేవుని ప్రజలు దేవుని ఆత్మలో నడవాలని సాధన చేస్తున్నారు, వారి స్వంత శక్తితో కాక దేవుని శక్తితో నడచుచూ ఆయనలో అంటుకట్టబడి యున్నారు. వారు ఎటువంటి పరిస్థితుల గుండా వెళ్ళినను, దేవునితో సంబంధమును, సహవాసమును కలిగియున్నారు.

ఇశ్రాయేలీయులు, అవిశ్వాసముతోను, సణుగుడుతోను ప్రతిసారి ఫిర్యాదు చేస్తూ దృశ్యలోకములో

కొనసాగిరి. వారు పర్ణశాలల పండుగను అనుభవించలేక, ఆత్మతోను, సత్యముతోను దేవునిని ఆరాధించలేకపోయిరి. దేవునిని తప్ప మిగిలిన ప్రతిదానిని పెద్దదిగా చేసి చూశారు. దేవుడు తన కుమారుని పంపించాడు. ఆయన తండ్రికి విధేయత చూపించాడు. ఆయన అనుభవించిన శ్రమల ద్వారా విధేయతను నేర్చుకొని "నా తండ్రిని సంతోషపరచే క్రియలను నేను చేస్తాను అని చెప్పుటకు కారణం విశ్వాసంలో నడవకుండా దేవునిసంతోషపరచ లేమని ఆయన గ్రహించాడు. విశ్వాసం, విధేయత కలిసి నడచుటకు కారణం దేవుడు ఒక పనిని చేయమని చెప్పినప్పుడు నీవు చేయకపోయి నట్లయితే నీకు విశ్వాసము లేదని అర్థం. కనుక విశ్వాసమును, విధేయతను విడదీయలేము. పేతురు మరియు నీవు నేను చేసే తప్పిదాలలో కూడా ఒక హస్తం పనిచేయుట గమనించగలం. అలాగే ఓటమిని ఎదుర్కొనే సమయాలు మనకు ఉండవచ్చు. కొన్ని సమయాలలో నీవు, నేను ఓటమిని అనుభవించినపుడు దేవుడు ఆయన కృపను, దయను చూపి, ఆయన హస్తమును మనవైపుకు చాపి మనలను శిక్షించకపోవుటకు కారణం నీవు పడిపోయిన స్థితినుండి లేవనెత్తబడి, నీవు చేసిన తప్పిదముల నుండి పాఠము నేర్చుకుని, మరలా వాటిని చేయకుండా ఆయన ప్రేమలో, కృపలో, దయలో ఉండాలనే విషయాన్ని నీవు అర్థం చేసుకోవాలని ఆయన ఆశిస్తున్నాడు. నీవు ఆయనతో నడచే నడక ద్వారా తృప్తి కలిగి, పర్ణశాలల పండుగ జరిగే స్థలములో ఉండే మనుష్యులను నీవు కలిగి ఉండాలని ప్రతిదినం నీ జీవితంలో ఈ విధంగా జరగాలని ఆయన ఆశిస్తున్నాడు. దేవుని శక్తిని పొంది యుండాలనే అవాహన కలిగి ఆయన పిలిచిన పిలుపునకు తగినట్లుగా నడచుకోవాలని ఆయన ఆశిస్తున్నాడు. ఎవరైనా దేవుని మార్గములో నుండి పడిపోయినప్పుడు వారితో నిజాయితీగా మెలగాలి. మీరు వారి స్నేహితులయితే వారికి సత్యాన్ని తెలుపుట ద్వారాను, నీ హస్తాన్ని చాపి వారిని లేవనెత్తి వారిని ఖండించక తిరిగి ప్రభువు యొక్క కృప క్రింద ఉండేలా చేయాలి. వెళ్ళి తిరిగి పాపము చేయకుండా ఈ పురాతనపు పాటను పాడుతూ ఉంటాము. "యేసువైపు నీ దృష్టి ఉంచు. ఆయన అద్భుతమైన ముఖమును చూచినప్పుడు మరియు ఆయన కృపలో ఈ లోక విషయాలు కాంతి విహీనమగును." అవును నీవు చాలాసార్లు అటువంటి అనుభవాన్ని పొందుతావు. నా సమస్య యేమిటి అంటే, చాలామంది జీవితాలలో ఉండే సమస్యల కారణంగా నా దృష్టి ఆయన నుండి మరల్చబడుతూ ఉంటుంది. కాని వారితో కలిసి జీవించాలని మరియు అటువంటి ఆలోచననుండి బయటకు వచ్చి దేవుని కొరకు ముందుకు నడవాలని ఆశిస్తున్నాను. మనమందరము కూడి దేవుని గొప్పచేయుదము అని దావీదు చెప్పియున్నాడు. గొప్ప చేయుట అనగా ఆకారములో పెద్దదిగా చేయుట. ఇశ్రాయేలీయులు తమ్మును తాము గడ్డిపురుగుల్లా చూశారు. చాలామంది సమస్య యేమిటంటే తమను తాము ఏ విధంగా చూస్తున్నారనేదే. వారిని వారు ఎలా చూసుకుంటున్నారో ఆ పోలికలోనే వారుంటారు. ఇది సత్యము. గొప్ప చేయుట అనగా ఆకారంలో పెద్దదిగా చేయుట లేదా స్తుతించడానికి, మహిమపరచడానికి అతి ప్రాముఖ్య మైనదిగా చేయుట. చాలా సంవత్స రముల క్రితం దేవుడు ఈ విషయమును తెలియచేశాడు. జాయిసీ, నీవు దేని మీద దృష్టి నిలుపుచున్నావు? అని దేవుడు అడిగాడు. నేను, ప్రభువా నేను నీకు చెప్పనవసరము లేదు. నీకే తెలియును కదా అని చెప్పాను. నీవు ఆలోచిస్తున్న అంశాలను బట్టి నీకు శాంతి లేదు అని దేవుడు చెప్పాడు. దానిని నాకు వివరించ మని అడిగాను. అప్పుడు నీవు దృష్టి నిలిపిన ఆలోచనలు నా నుండి వచ్చినవి కావు మరియు వాక్యాధారమైనవి కావు. అయితే యేమి చెప్పాలనుకుంటున్నావు ప్రభువా అని అడిగాను. ఆయన-నీవు నీ ఆలోచ నలను ఆరాధించుచున్నావు. జీవమునివ్వని ఆలోచనల మీద నీ శక్తిని ఖర్చుచేయుచన్నావు. నా ఆత్మనుండి దూరం చేసి, మరణమును ఇచ్చే ఆలోచనలపై నీ శక్తిని వ్యర్థము

చేయుచున్నావు. శాంతిని, ఆనందమును దూరం చేసే ఆలోచనలపై నీ శక్తిని ఖర్చుపెట్టుచున్నావు. నా వాక్యంలో సమస్తమును వివరించాను. ఎలా ఆలోచించాలో తెలిపాను. ఫిలిప్పీ 4:7 "అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును". ఫిలిప్పీ 4:8 **"మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి."**

గత సంవత్సరాలుగా నీవు ఏర్పాటు చేసుకొనిన విధానముల వలన మార్పునకు సమయం పట్టవచ్చు అని ప్రభువు చెప్పాడు. చాలా మంది ఇతరులకంటె ఎక్కవ కష్టాలలోనికి వెళ్ళినప్పుడు ఇతరుల కంటె కొంచెం ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి వారి విషయమై కొంచెం సహనం కలిగియుండాలని నేను నేర్చుకున్నాను. నేను ఆసుపత్రికి వెళ్ళే దినాలలో నేను దేవునితో అన్నాను, దేవా వారు గతమును గురించి, చావును గురించే మాట్లాడుచున్నారు. ఏడు సంవత్సరాలు అక్కడకు వెళ్ళాను. అప్పుడు ప్రభువు నాతో, జాయిసీ, ఇలాంటి మనుష్యులతో చాలా సమయం పట్టుటకు కారణం చాలా సంవత్సరముల నుండి బలమైన పద్ధతులకు వారు అలవాటు పడి ఉన్నారు. ఇతరుల కంటె వీరితో కొంచెం ఎక్కువ సహనం చూప వలసి ఉంది అన్నాడు.

నా ప్రశ్న యేదనగా నీవు ఎవరిని గొప్ప చేయుచున్నావు? మన జీవితంలో ప్రతి దినం దేవుని ఆత్మ చేత నడిపింపబడాలి. నన్ను అర్ధం చేసుకోలేని మనుష్యులు చాలామంది ఉన్నారు. నీ ప్రయాణమును గూర్చిన ప్రణాళిక నీవు ఎందుకు చేయుట లేదు? నీవు ఎందుకు దీనిని చేయవు? అని వారు నన్ను అడుగుతారు. నీవు క్రీస్తు ఖైదీవి అయినప్పుడు నీవు నీ సొంతం కాదు. నీ పరలోకపు తండ్రి సూచనలను వినుట, ఆయనకు లోబడుట నేర్చుకొనుటకు కారణం ఆయనను దు:ఖపరచ కూడదని నీకు తెలుసు మరియు ఆయనను ఎరిగిన కొలది, ఆయనకు సన్నితుడవుగా ఉంటావు. అందుచేత ఈ విషయాలన్నీ నీకు బయలు పరచుటద్వారా దేవుని స్నేహితునిగా ఉంటావు. స్నేహితుడనే వానిని నీవు నమ్మవలసి ఉంది. దేవుడు నీకు చిన్న చిన్న విషయాలను ఇస్తాడు. నేను కూడా చిన్న చిన్న విషయాలతో ప్రారంభించి దేవుని నమ్మగలనో లేదో కనుగొన్నాను. దేవుడు నమ్మకస్తులైన వ్యక్తుల కొరకు కనిపెట్టుచున్నాడు. ఆయన యేమై యున్నాడో దానిని బట్టి ఆయనను ప్రేమిస్తూ ఉన్నప్పుడు దేవుడు చిన్న బాధ్యతలు ఇస్తూ తరువాత గొప్ప బాధ్యతలు ఇస్తాడు. నీవు దేవుని చేత ఎక్కువగా వాడబడుటకు ఇష్టపడు చున్నావా? అయితే ఇప్పటికే నీకు ఇచ్చిన వాటిని గూర్చి నమ్మకముగా ఉండు. నీకు ఇచ్చిన వాటిని గూర్చి నమ్మకముగా ఉన్నట్లయితే నిన్ను ఇంకా అధికముగా పరిచర్య కొరకైన పిలుపును బట్టి నిన్ను విస్తరింపచేయును. ఆ విధంగా దేవుని కార్యం నెరవేరును. దేవుని దు:ఖపరచిన సందర్భములు బయలు పరచమని ఆయనను ప్రార్ధించు. ఆయన నిన్ను శిక్షించడు. నీవు పాపివని ఒప్పుకో. దేవుని కృప మరియు దేవుని దయ నిన్ను సమీపించి నీవు ముందంజ వేసే శక్తిని నీకు ప్రసాదించును. మొదటి ప్రయత్నంలోనే నీవు విజయం సాధిస్తావని తలంచవద్దు. ఒక వేళ ఆ విధంగా జరిగితే అది మంచిదే దానిని కొనసాగించు. పరిస్థితులను బట్టి పారిపోయే వ్యక్తిగా ఉండవద్దు. ముందుకు కొనసాగుతూ ఉండు. ఆ విధంగా **మనమందరము దేవుని ఘనపరచుదాము.**